క్లుప్తంగా

గురుకుల పీజీటీగా నరేష్‌బాబు

ఎర్రుపాలెం: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన గురుకుల పాఠశాలల టీచర్(పీజీటీ) పోస్టుల ఫలితాల్లో మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన లింగాల నరేష్‌బాబు పీజీటీగా ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం ఈయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని గురుకుల కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. ఉద్యోగం పొందిన నరేష్‌బాబును పలువురు స్థానికులు అభినందించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 15వ తేదిన నియామకపత్రాన్ని అందుకోకున్నారు.

బీజేపీదే అధికారం

వైరా: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే తక్కెళ్లపల్లి రాజేశ్వరరావు అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ గెలుపునకు బీజేపీ నాయకులు కృషి చేయాలన్నారు. సమావేశంలో కోటేశ్వరరావు, భద్రయ్య, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం ఫలితాలు సాధించాలి

ముదిగొండ: విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి పదిలో, ఇంటర్‌లో నూరు శాతం ఉత్తమ ఫలితాలు పొందాలని జీసీడీఓ భూలక్ష్మి అన్నారు. మండలంలోని న్యూలక్ష్మీపురం కేజీబీవీలో బుధవారం పదోతరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ రామాచారి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఇందిర, ఎంపీటీసీ మాధవి, మాజీ సర్పంచ్‌కన్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ సేవలు ప్రారంభం

కల్లూరు: అనివార్య కారణాల రీత్యా నిలిచిపోయిన గ్యాస్ సేవలు తిరిగి వేంసూరు గ్రామంలో బుధవారం నుంచి పునఃప్రారంభమయ్యాయి. గ్యాస్ వినియోగదారులు.. గ్యాస్ ఏజెన్సీ వద్దగానీ.. గ్యాస్ డెలవరీ బాయ్స్ వద్దగానీ తప్పనిసరిగా కేవైసీ చేయాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిరూరల్: కొత్తగూడెం సింగరేణి ఏరియాలోని సర్వే డిపార్ట్‌మెంట్ అధికారులు, సర్వేయర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకటాచారికి బుధవారం వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ.. సర్వే అధికారుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బి.శ్రీనివాస్, కె.మధుసూదన్, సర్వేయర్లు, అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

ఏన్కూరు: ఈ నెల 19న భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్‌నాయక్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముగ్గురు అమాయక గిరిజన యువతులను ఉద్యోగాల పేర మోసం చేసిన డాక్టర్ జేవీఎల్ శిరీషపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కృష్ణనాయక్, నగేష్‌నాయక్, శివనాయక్, కృష్ణ,రవి, శేకర్ పాల్గొన్నారు.

శివాలయంలో ప్రతిష్ఠ మహోత్సవ పూజలు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని గుడిపాడులోని శ్రీదుర్గాపార్వతి సహిత కాశీవిశ్వేశ్వరస్వామి శివాలయం ప్రతిష్ఠ మహోత్సవ పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 18న ప్రతిష్ఠ సందర్భంగా యాగశాల ప్రవేశం, హోమ పూజలు, అగ్నిప్రతిష్ఠ, శ్రీలక్ష్మిగణపతి హోమం, మహామంత్ర పూజలు నిర్వహించారు.

లింగమ్మకు నివాళి

కారేపల్లి: మాజీ సీఎం కేసీఆర్ వ్యక్తిగత వైద్యుడు, కారేపల్లి మండలం కొత్తకమలాపురం వాసి ఎంవీరావు (మల్లెల వెంకటేశ్వరరావు) మాతృమూర్తి లింగమ్మ ఇటీవల మృతి చెందగా.. ఆమె సంస్మరణ సభను బుధవారం కొత్తకమలాపురంలో నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరై లింగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణతో పాటుగా పలువురు నాయకులు ఉన్నారు.

18న సీఓఈ పరీక్ష

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల గిరిజన మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో ఈ నెల 18 సీఓఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.మానస బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థినులు తప్పని సరిగా హాల్ టికెట్, ఏదైనా ఒరిజినల్ ఐడీ ప్రూఫ్‌తో గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గడువు పొడిగిస్తేనే.. గృహజ్యోతి

- నేటితో ముగియనున్న గడువు
- వివరాల సేకరణలో విద్యుత్ ఉద్యోగులు
- స్పాట్ బిల్లర్లకు బాధ్యతలు తొలగింపు


గృహజ్యోతి సర్వేను పరిశీలిస్తున్న డీఈఈ రాములు

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గృహజ్యోతి పథకానికి వివరాల సేకరణకు గురువారంతో గడువు ముగియనుంది. ఇప్పటి వరకు సత్తుపల్లి డివిజన్‌లో 60శాతం వివరాలు సేకరించగా ఇంకా ఒక్కరోజు గడువు ఉండటంతో లక్ష్యాన్ని సాధించేందుకు ఆటంకాలు ఎదురౌతున్నాయి. ఈ నెలాఖరు వరకు గడువు పొడిగించాలని ప్రజలు కోరుతున్నారు. లేకుంటే చాలా మంది అర్హులు గృహజ్యోతి పథకానికి దూరమయ్యే అవకాశం ఉందని సందేహాలు వ్యక్తమౌతున్నాయి.

బాధ్యతల నుంచి స్పాట్ బిల్లర్ల తొలగింపు..

స్పాట్ బిల్లర్లతో మీటర్ రీడింగ్‌తో పాటు గృహజ్యోతి వివరాల సేకరణను చేపట్టారు. అయితే మీటర్ రీడింగ్‌కు జాప్యం అవుతుండటంతో ఆ ప్రభావం వినియోగదారులపై పడకుండా విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. మీటర్ రీడింగ్ ఆలస్యమైతే శ్లాబ్ రేటు మారుతుందని వినియోగదారుల నుంచి విజ్ఞాపనలు రావటంతో వివరాల సేకరణ బాధ్యతల నుంచి స్పాట్ బిల్లర్లను తొలగించారు. ఈ నెల 15వ తేదీకల్లా మీటర్ రీడింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అదే క్రమంలో విద్యుత్ ఉద్యోగులకు ఈ బాధ్యతలను అప్పగించారు. గృహ వినియోగదారులు మీటర్ల వద్ద గృహజ్యోతికి కావాల్సిన సమాచారాన్ని తెల్లకాగితంపై రాసి పెట్టినట్‌లెత్తే వివరాల సేకరణ వేగవంతం అవుతుందని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు.

అంతా వివరాల సేకరణలోనే..

విద్యుత్‌శాఖలో క్షేత్ర స్థాయిలో పని చేసే జేఎల్ఎం, ఏఎల్ఎం, లైన్‌మెన్, లైన్ ఇన్స్‌పెక్టర్, ఎస్ఎల్ఐ, ఫోర్‌మెన్‌లతో పాటు ఈఆర్ఓ, డివిజన్ కార్యాలయ ఉద్యోగులను కూడా గృహజ్యోతి వివరాల సేకరణ బాధ్యతలు కేటాయించారు. ఈ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ఆధార్, రేషన్‌కార్డు, ఫోన్ నంబర్, ప్రజాపాలన దరఖాస్తు నంబర్, కరంట్‌బిల్లు సమాచారాన్ని సేకరిస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా విద్యుత్ కార్యాలయాలలోనూ దరఖాస్తులు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నారు. రెండురోజులుగా సర్వర్ సైతం సతాయిస్తుండటంతో మందగమనంగా ఆన్‌లైన్ ప్రక్రియ సాగుతుంది. విద్యుత్ ఉద్యోగులంతా రోజువారీ విధులను పక్కన పెట్టి అంతా ఈ పనుల్లోనే నిమగ్నమయ్యారు. గృహజ్యోతి పథకం అమలు చేయటానికి క్షేత్ర స్థాయిలో విద్యుత్ ఉద్యోగులు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వివరాలు సేకరిస్తూ నానా తిప్పలు పడుతున్నారు. కాగా ఈ వివరాల సేకరణకు సరిపడా సిబ్బంది లేక పోవటంతో ముందుకు సాగటం కష్టంగా మారింది.


దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఇంటింటి సర్వే చేస్తున్నాం..



గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని పట్టణాలు, గ్రామాలలో మైక్ ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాం. విద్యుత్ ఉద్యోగులతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వివరాలు సేకరిస్తున్నాం. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తున్నాం. విస్తృతంగా చేపడుతున్నారు. డివిజన్‌లో 60శాతం వివరాల సేకరించాం.

– ఎల్.రాములు, విద్యుత్‌శాఖ డీఈఈ, సత్తుపల్లి

బాధ్యతలు చేపట్టిన అధికారులు

వైరా మున్సిపల్ కమిషనర్‌గా వేణు


వైరా మున్సిపల్ చైర్మన్‌తో కమిషనర్ వేణు

వైరా: వైరా నూతన మున్సిపల్ కమిషనర్‌గా సీహెచ్ వేణు బుధవారం పదవీ భాధ్యతలు చేపట్టారు. గత కొంత కాలంగా వైరా మున్సిపాలిటీకి ఇన్‌చార్జ్ కమిషనర్‌లే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్లును బదిలీ చేయడంతో జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న వేణు బదిలీపై వైరాకు వచ్చారు. ఈ మేరకు ఆయన వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

సత్తుపల్లి కమిషనర్‌గా రవిబాబు.


మున్సిపల్ కమిషనర్ ఎం.రవిబాబు

సత్తుపల్లి: సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా ఎం.రవిబాబు బదిలీపై రానున్నారు. ఇక్కడ పని చేస్తున్న కమిషనర్ సుజాత కామారెడ్డి కమిషనర్‌గా బదిలీపై అయ్యారు. మేడ్చల్‌మల్కాజిగిరిలో మెప్మా పీడీ కార్యాలయం అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న రవిబాబు ఇక్కడకు బదిలీ అయ్యారు.

సత్తుపల్లి ఏసీపీగా అనిశెట్టి రఘు..


ఏసీపీ అనిశెట్టి రఘు

సత్తుపల్లి: సత్తుపల్లి ఏసీపీగా అనిశెట్టి రఘు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏసీపీ రామానుజం బదిలీ కాగా.. ఆయన స్థానంలో రఘు టీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. సత్తుపల్లిలో 2006 నుంచి 2008 వరకు ఎస్సైగా పని చేశారు.

ఎంపీడీఓల బాధ్యతల స్వీకరణ

వైరా ఎంపీడీఓగా సరస్వతి..


ఎంపీడీఓ పి.సరస్వతి

వైరారూరల్: వైరా మండల ఎంపీడీఓగా పి.సరస్వతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన డి.కరుణాకర్‌రెడ్డి కొత్తగూడెం జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో మహబూబాబాద్ జిల్లా కొరివి నుంచి పి.సరస్వతి బదిలీపై వైరా వచ్చారు.

సత్తుపల్లి ఎంపీడీఓగా నాగేశ్వరరావు..


ఆర్‌సీహెచ్ నాగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండల ఎంపీడీఓగా ఆర్‌సీహెచ్ నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టగా.. ఇదివరకు ఇక్కడ పని చేసిన జయరాం సిద్దిపేట జిల్లా అక్కన్నపేటకు బదిలీపై వెళ్లారు.

సింగరేణి ఎంపీడీఓగా సురేందర్ ..


సురేందర్

కారేపల్లి: సింగరేణి మండల నూతన ఎంపీడీఓగా జి.సురేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన ఎం.చంద్రశేఖర్ భద్రాద్రికొత్తగూడెం దమ్మపేటకు బదిలీ కాగా.. ఆయన స్థానంలో జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా రేగొండ నుంచి సురేందర్ బదిలీపై వచ్చారు.

ఏన్కూరు ఎంపీడీఓగా రమేష్..

ఏన్కూరు: ఏన్కూరు ఎంపీడీఓగా ఎస్.రమేష్ నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వేణుమాధవ్‌ను బదిలీ చేసి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిలో విధులు నిర్వహిస్తున్న రమేష్‌ను ఏన్కూరు బదిలీ చేశారు.

ఎస్సైల బాధ్యతల స్వీకరణ

వైరా ఎస్సైగా వంశీ కృష్ణ..


ఎస్సై వంశీ కృష్ణ

వైరా: వైరా నూతన ఎస్సైగా వంశీ కృష్ణ భాగ్యరాజ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై మేడా ప్రసాద్ వీఆర్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో వంశీ కృష్ణ భాగ్యరాజ్ బాధ్యతలు చేపట్టారు.

ఎర్రుపాలెంఎస్సైగా వెంకటేష్..


ఎస్సై వెంకటేష్

ఎర్రుపాలెం: ఎర్రుపాలెం ఎస్సైగా పి.వెంకటేష్ బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఖమ్మం సీసీఎస్ స్టేషన్‌గా ఎస్సైగా పని చేస్తూ.. బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎం. సురేష్ ఖమ్మం వీఆర్‌కు బదిలీ అయ్యారు.

బోనకల్ ఎస్సైగా మధుబాబు..


ఎస్సై మధుబాబు

బోనకల్: మహబూబాబాద్ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఎస్సై మధుబాబు బోనకల్ నూతన ఎస్సైగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సాయికుమార్ బదిలీపై వీఆర్ ఖమ్మంకు వెళ్లారు.

చింతకాని ఎస్సైగా నాగుల్‌మీరా..


ఎస్సై నాగుల్‌మీరా

చింతకాని: చింతకాని నూతన ఎస్సైగా షేక్ నాగుల్ మీరా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై నాగుల్‌మీరాను పోలీస్‌స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

తల్లాడ: తల్లాడలో నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు నారపోగు వెంకటేశ్వరరావు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించి మాట్లాడారు. క్రీడకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, నరసింహారావు, సత్యంరెడ్డి, సురేష్, రవి, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రథమ బహుమతి అందుకున్న జట్టుతో వెంకటేశ్వరరావు, తదితరులు

మున్సిపల్ కమిషనర్ సుజాత సేవలు అభినందనీయం


కమిషనర్ సుజాతను సత్కరిస్తున్న చైర్మన్ మహేష్, కౌన్సిలర్లు

సత్తుపల్లి: సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా కె.సుజాత నాలుగు సంవత్సరాల పాటు అందించిన సేవలు అభినందనీయమని వక్తలు కొనియాడారు. బదిలీపై కామారెడ్డి వెళ్తున్న ఆమెను బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు ప్రసాద్, అనీల్, రఘు, శ్రీను, సత్యనారాయణ, నర్సింహారావు, విజయనిర్మల, ఆనందరావు, క్రిష్టియాన, అనీషా, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

బోనకల్: మండల కేంద్రంలోని ఆర్వోబీ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వైరా నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న దినేష్, బోనకల్ నుండి చిన్నబీరువల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ సులేమాన్ ఎదురెదురుగా ఢీకొనగా గాయపడ్డారు. వీరిని 108లో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

మధిర: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆల్ ఇండియా దళిత్ యూత్ కన్వెన్షన్‌కు సంబంధించిన గోడపత్రికలను బుధవారం మధిర పట్టణంలోని దళిత కాలనీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 18న చండీఘడ్‌లో జరుగుతుందని పేర్కొన్నారు. గోపి, చైతన్య, శివ, కార్తీక్, సంపత్, వినయ్ పాల్గొన్నారు.

రేణుక ఎంపికపై హర్షం


కొణిజర్ల: రేణుకాచౌదరిని అభినందిస్తున్న రామారావు

వైరా/కొణిజర్ల/ఏన్కూరు: రాజ్యసభ సభ్యురాలుగా తెలంగాణ నుంచి కేంద్ర మాజీ మంత్రి జి.రేణుకా చౌదరి ఎంపికపట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ నాయకుడు ఎల్‌డీఎం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ సూరంపల్లి రామరావు రేణుకాచౌదరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాజ్యసభకు ఎంపిక చేయడం పట్ల ఏఐసీసీ నాయకుడు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారని అన్నారు. అదే విధంగా వైరాలో టీపీసీసీ సభ్యుడు కట్ల రంగారావు, కొణిజర్లలో నాయకులు బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. గురువారం హైదరాబాద్ ఆమె నామినేషన్ వేస్తున్న సందర్భంగా కార్యకర్తలు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. నాయకులు రమేష్, నాగార్జున, ఆనంద ప్రసాద్, అంజన్‌కుమార్, సంతోష్, నాగరాజు, పుల్లయ్య, వీరబాబు, భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విటమిన్ 'ఏ' పై అవగాహన


మధిర: ద్రావణం తాగిస్తున్న వైద్య సిబ్బంది

మధిర/ఎర్రుపాలెం: దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మడుపల్లి గ్రామంలో, ఎర్రుపాలెం మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో విటమిన్ 'ఏ' ద్రావణంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, పీహెచ్‌సీ వైద్యురాలు శశిపూర్ణ పిల్లలకు ద్రావణాన్ని తాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 9 నెలల నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి చొప్పున 9సార్లు రే చీకటి రాకుండా విటమిన్ ఏ ద్రావణాన్ని తాగించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ నెల13 నుంచి 20 వరకు పిల్లలను గుర్తించి పారామెడికల్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య, కౌసల్య, నాగేశ్వరావు, సీహెచ్ఓ కాంతమ్మ, ఏఎన్ఎం భవాని, అంగన్‌వాడీ టీచర్ మహాలక్ష్మి, ఆశ కార్యకర్తలు సుధారాణి, ధనలక్ష్మి, సుజాత, వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంతపంచమి వేడుకలు


సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని శ్రీజ్ఞాన సరస్వతీదేవి ఆలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, హోమపూజలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కె.జగన్మోహన్‌రావు, అప్పారావు, నర్సింహారావు, ఎంఎస్ఆర్ శర్మ, రాంప్రసాద్, కృష్ణారావు, మల్లికార్జున్‌రావు, నాగభూషణం, వినోదరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, కిషోర్‌శర్మ పాల్గొన్నారు.

తల్లాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..


సరస్వతీ దేవికి పూజలు చేస్తున్న విద్యార్థులు

తల్లాడ: మండలంలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1992–93 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సరస్వతీ దేవికి పూజలు చేశారు. పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. స్థానిక రామలింగేశ్వరస్వామి దేవాలయంలో అర్చకులు కంచెల సతీష్ శర్మ అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్వేశ్వరరావు, నరసింహారావు, ఆర్టీసీ నాగేశ్వరరావు, నరసింహారావు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, రమేష్, కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

కల్లూరు: కల్లూరులోని 11వ నంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అక్షరాభ్యాస, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల బరువును నమోదు చేశారు. చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూపర్‌వైజర్ సుజాత కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల ఉపవాస దీక్షలు ప్రారంభం


కల్లూరు: ఆర్‌సీఎం చర్చిలో దీక్ష స్వీకరిస్తున్న భక్తులు


దీక్ష తీసుకున్న వారితో ఫాదర్లు, భక్తులు


కల్లూరు/సత్తుపల్లిరూరల్: క్రైస్తవుల ఉపవాస దీక్షలు ప్రారంభమవడంతో మండలంలోని కల్లూరు, పెద్దకోరుకొండి ఆర్‌సీఎం చర్చిల్లో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదే విధంగా సత్తుపల్లి మౌంట్ కార్మెట్ చర్చ్ ఆవరణలో.. మత గురువులు సురేష్, జోష్, జోజిబాబు, రెవ ఫాదర్ విన్సెంట్ ప్రసంగిస్తూ.. ఉపవాసాలు, దానధర్మాలు, ప్రార్థనలతో 40 రోజుల పాటు గుడ్ ఫ్రైడే వరకు ప్రత్యేక ఉపవాస దీక్షలు నిర్వహించాలని క్రైస్తవులను కోరారు. పవిత్రంగా జీవిస్తూ పాపాలు మన్నింపు కోరాలని, చెడును విడనాడాలని ఈ కృపాకాలంలో ఆధ్యాత్మికంగా దేవుడికి దగ్గరగా ప్రార్థించాలని క్రైస్తవులను కోరారు. సత్తుపల్లిలో నిర్వహించిన ప్రార్థనలో 80 మంది విశ్వాసులు ఉపావాస దీక్ష చేపట్టడం చాలా సంతోషమన్నారు. ఆశ్రమ సుపీరియర్ రెవ ఫాదర్ కృపాచారి, సహాయక గురువు జాసెన్, కన్యకాస్త్రీలు(సిస్టర్స్), పాస్టర్లు, విశ్వాసులు, సంఘస్తులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఖండించండి


వైరాలో మాట్లాడుతున్న పోటు రంగారావు

వైరా/కొణిజర్ల: రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని రైతులకు సంఘీభావంగా ఢిల్లీలో శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళ్తున్న రైతు సంఘాల నాయకులపై ఢిల్లీ పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ చేయడాన్ని దేశ ప్రజలంతా నిరశించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. బుధవారం వైరాలోని ప్రజాపంథా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అదే విధంగా కొణిజర్లలో రైతు సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆరుగాలం కష్టపడ్డ రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ప్రధాని మోదీకి అంబానీ, అదానీలపై ఉన్న ప్రేమ దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, సీవై పుల్లయ్య, కె.అర్జునరావు, జి.రామయ్య, ఆవుల అశోక్, రవికుమార్, యలదండి బాబు రైతు సంఘం నాయకులు స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారామయ్య, తండు సోమయ్య, పాశం అప్పారావు, చెరుకుమల్లి కుటుంబరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఎస్కే ఖాసీమ్, కొమ్మినేని వెంకటేశ్వర్లు, తుప్పతి వెంకటేశ్వర్లు, గోగుల సోములు తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను విజయవంతం చేయండి


బోనకల్: మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

మధిర/ సత్తుపల్లిరూరల్/ బోనకల్/ పెనుబల్లి/ ఏన్కూరు: గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజల ఉపాధిపై కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి ఉపాధి పనులు లేకుండా కుట్ర చేస్తుందని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఏఐటీయూసీ ఖమ్మంజిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి యోబు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆరోపించారు. ఈ నెల 16న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ.. బుధవారం ఏఐటీయూసీ నాయకులు మధిర మండలంలో పర్యటించారు. అనంతరం స్థానిక సీపీఐ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. అదే విధంగా సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో, బోనకల్ మండలంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. పెనుబల్లి మండలంలో వీయంబంజర్ రింగ్ సెంటర్‌లోని వ్యాపార దుకాణాలలో దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలంటూ అఖిలపక్ష్యం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఏన్కూరులో సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ.. సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ రమేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వామపక్ష పార్టీల పోరాటాలతో వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నీరు కారుస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ సీతామహాలక్ష్మి, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఊట్ల కొండలరావు, ఆటో యూనియన్ నాయకులు చింత కొండలరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కంచి శ్రీనివాసరావు, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కంచి పిచ్చయ్య, వెంకటేశ్వరరావు, శ్రీను, సుబ్బారావు, వెంకట్రావు, సీపీఐ నాయకులు ఏనుగు గాంధీ, యంగల ఆనందరావు, తూము రోషన్‌కుమార్, ఆకెన పవన్, సీపీఐ (ఎంఎల్) ప్రజా ప్రంథా మండల కార్యదర్శి బీరెల్లి లాజర్, సీపీఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, సీపీఎం మండల కార్యదర్శి తిరుపతిరావు, పౌర హక్కుల సంఘం నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.